www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 23, జూలై 2024 పేజీలు: 04



## పద్మశ్రీ గ్రహీతలకు పింఛన్

- సాంస్కృతిక శాఖ ద్వారా డబ్బులు నేరుగా వారి ఖాతాల్లో జమ
- జీవో జారీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి

2వ పేజీలో..



## పద్మశ్రీ గ్రహీతలకు పింఛన్

- సాంస్కృతిక శాఖ ద్వారా డబ్బులు నేరుగా వారి ఖాతాల్లో జమ
- జీవో జారీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 22:**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. పద్మశ్రీ అవార్డులు ప్రకటించ గానే శిల్పారామంలో ఘనంగా సత్కరించిన విషయం విది తమే. ఇటీవలే పద్మశ్రీ గ్రహీతలకు ఒక్కొక్కరికి 25 లక్ష లు నజరానా అందించగా, ప్రతి నెలా రూ.25వేల పింఛ నుకు సంబంధించి ఇవాళ జీవో విడుదల చేశారు. ఇక నుంచి ప్రతి నెల రూ.25వేల గౌరవ పెన్షన్ అందుతుం దని, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలి పారు. కనుమరుగవుతున్న కళలను గుర్తించి, వాటిని భవి ష్యత్తు తరాలకు అందించే కళాకారులను ప్రోత్సహించేం దుకు సీయం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అందులో భాగంగా ఇటీవలే పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప తదితరులకు ప్రతీ నెల రూ.25వేల ప్రత్యేక పిం ఛన్ మంజూరు చేస్తూ జీవో జారీ చేసినట్లు వివరించారు. ఇక నుంచి సాంస్కృతిక శాఖ ద్వారా పింఛన్ డబ్బులు నేరుగా వారి ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, సంస్కృతిక శాఖ డైరెక్టర్ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలి..

- హైదరాబాద్ జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 22:**

కంటోన్మెంట్ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ కోరారు. సోమవారం నాడు సచివాలయంలో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన హైదరాబాద్ జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు నియోజకవర్గంలో ఉన్న సమస్యలు బడ్జెట్ సమావేశాల్లో కంటోన్మెంట్ నియోజకవర్గానికి అవసరమైన బడ్జెట్ కేటాయించాలని, మరి అదే విధంగా వివిధ అంశాలపై సమీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సీఈఓ. మధుకర్ నాయక్, జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు, తదితరులు పాల్గొన్నారు.



# రంగాపూర్‌లో గుట్టుగా దాచిన నల్లబెల్లం

- వెలికితీసిన ఎక్సైజ్ శాఖ అధికారులు
- పాత ఇంట్లో 1500 కేజీల నల్ల బెల్లం.. 100 కేజీల పట్టిక..
- దాచినోడు దూరం ఉండే.. అధికారులపై మహిళలు గొడవకు దిగే..
- విలేకరుల సమావేశంలో వెల్లడించిన ఎస్సై సతీష్





**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, జూలై 22:**

ఎక్సైజ్ శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా అక్రమంగా నల్ల బెల్లం, పట్టిక, నాటు సారా తరలిస్తున్న వారిపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు ఏదో ఒకచోట ఎక్సైజ్ అధికారులకు పట్టుబడుతున్న అక్రమార్కుల తీరు మాత్రం మారడం లేదని అచ్చంపేట ఎక్సైజ్ శాఖ ఎస్సై సతీష్ అన్నారు. అచ్చంపేట మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఓ పాతబడిన ఇంట్లో ఇది తన సొంత బిజినెస్ అన్నట్లుగా 50 బస్తాల నల్ల బెల్లం కాగా 1500 కేజీలు, 100 కేజీల పట్టిక నిల్వ ఉంచడంతో గ్రామస్తులు ఒక్కసారిగా అవక్కయ్యారు. అచ్చంపేట ఎక్సైజ్ శాఖ బృందం సోమవారం రైడింగ్ నిర్వహిస్తుండగా భారీగా దాచి ఉంచిన నల్ల బెల్లం డంపింగ్ మాకు పట్టుబడ్డదని ఎస్సై తెలిపారు. పట్టుబడ్డ అనంతరం అచ్చంపేట ఎక్సైజ్ కార్యాలయం ముందు విలేకరుల సమావేశంలో ఎస్సై సతీష్ తెలియపరచడం జరిగింది. నియోజకవర్గంలోని ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృతంగా నాటు సార నిలువలపై దాడులు చేస్తున్నప్పటికీ కొంతమంది పని కట్టుకొని ఇదే వ్యాపారంగా కొనసాగుతూ తమ జీవితాలను కేసుల పాలు చేసుకుంటున్నారని ఎస్సై అన్నారు. యువత భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొని చెడు మార్గంలోకి వెళ్లకుండా మంచి మార్గాన్ని ఎంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

**దాచినోడు దూరం ఉండే..**

**అధికారులపై మహిళలు గొడవకు దిగే..**

రంగాపూర్ గ్రామంలో సోమవారం ఓ పాత ఇంట్లో భారీగా 50 బస్తాల నల్ల బెల్లం, రెండు బస్తాల పట్టిక తో ఎక్సైజ్ శాఖ అధికారులకు పట్టుబడగా.. దాచినోడు దూరం కావడం.. సంబంధం లేని వ్యక్తులు.. మహిళలు.. వచ్చి అధికారులపై అత్యుత్సాహాన్ని ప్రవర్తించడం వెనక ఆంతర్యం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. మహిళలు ఒక్కసారిగా ఎస్సై పై తిరుగుబాటు ప్రయత్నం చేయడంతో... మహిళలకు రెండు చేతులు ముక్కుతూ.. అక్కడి నుండి వెళ్లిపోయాడు. ఇట్టి విషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై సతీష్ తెలిపారు. భారీగా నిల్వ ఉంచిన నల్ల బెల్లం, పట్టిక దాచిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని త్వరలో ముందుకు తీసుకొస్తామని ఎస్సై తెలిపారు.

**అధికారులకు తెలిసిన గోప్యంగా ఎందుకు ఉంచుతున్నారు?**

నల్ల బెల్లం పెద్ద మొత్తంలో పట్టుబడిన వ్యక్తులు అధికారులకు తెలిసిన ఎందుకు గోప్యంగా దాచిపెడుతున్నారో.. అర్థం కాని ప్రశ్నగా మిగిలిందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. నల్ల బెల్లం దాచి ఉంచిన ఇల్లు యజమాని ఎందుకు అదుపులోకి తీసుకోలేదో..? అధికారులకే తెలుసు.. ఎక్సైజ్ శాఖ అధికారులు అనుకుంటే వెంటనే ప్రజల ముందు నల్ల బెల్లంతో పాటు నిలబెట్టేవారు అని పలువురు అంటున్నారు. పేదోడికి ఒక న్యాయం.. ఉన్నోడికి ఒక న్యాయమా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## మెరుగైన వైద్యం కోసం
# 1.75లక్షల ఎల్ఓసి అందజేత

- సీఎం రిలీఫ్ ఫండ్ పేదలవరం
- కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 22:**

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరమాని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. నియోజకవర్గంలోని పికెట్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శివానగర్ బలరాయి వాసులైన చంద్రయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుటకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ను సంప్రదించారు. వెంటనే స్పందించి రాష్ట్ర మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ద్వారా బాధితునికి శస్త్ర చికిత్స నిమిత్తం, ఒక్క లక్ష డెబ్బై ఐదు వేలు రూపాయలు సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి, మంజూరు పత్రాలను వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.





# ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం

**తాసిల్దార్ సరస్వతి**

పోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్)
జులై :22

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో అర్జీదారుల సమస్యలు తొందరగా పరిష్కరించేందు కె ప్రతి సోమవారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ సరస్వతి తెలిపారు. వివరాల ప్రకారం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు అనగా 22.07.2024 నాడు ప్రజా వాణి కార్య( కమం తహసీల్దార్ కార్యాలయం సదశివాపేట లో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమములో అన్ని శాఖల అధికారులు పాల్గొనడం జరిగినది ఇట్టి ప్రజా వాణి కార్యక్రమంలో నాలుగు అర్జీలు రావడం జరిగినదిహా ఇట్టి అర్జీలను తొందరగా పరిష్కారం చేస్తామని అర్జీదారులకు తాసిల్దార్.తెలిపారు. ఇట్టి ప్రజా వాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉంటుంది. కావున ఇట్టి ప్రజా వాణి కార్యక్రమం సద్వినియోగం చేసుకోనగలరని తెలియజేశారు.

# కరాటే, కుంఫు మెగా కప్‌లో సదాశిపేట విద్యార్థుల ప్రతిభ

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (స్టేట్ కోఆర్డినేటర్)
జూలై :22



ఇంటర్నేషనల్ మెటీరియల్ ఆర్ట్స్ 2024 కరాటే, కుంఫు మెగా కప్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం యూసుఫ్ గుడలో జరిగింది. ఈ మెగా కప్పులో మన సదాశిపేట పట్టణనికి చెందిన విద్యార్థులు వారి ప్రతిభ కనబరిచారు. 1%ర్% బహుమతి 15gold మెడల్స్, 2nd బహుమతి 32silver,3rd బహుమతి 28 brass బహుమతులు గెలుపొందడం జరిగింది. వారిని మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ గారు విద్యార్థులను సత్కరించి అభినందించడం జరిగింది. వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ ఎండి సాజిద్ షఫీ మాస్టర్ ,మొహమ్మద్ మాస్టర్ ముజీబ్ మాస్టర్, జహీర్ మాస్టర్, అశోక్ మాస్టర్, చిన్న మాస్టర్, కోటి మాస్టర్, నవీద్,అయాజ్, సమీర్, బహదూర్, హరీష్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ధార్మిక కార్యక్రమాన్ని జయప్రదం చేసినవీరశైవ సమాజం చౌకీమఠం గౌరవ సభ్యులకి అభినందనలు..

**జిల్లా వీరశైవ సమాజం ప్రధాన కార్యదర్శి అనిశెట్టి జయప్రకాష్..**

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్)
జులై :22

సంగారెడ్డి జిల్లా సదాశివపేట చౌకి మఠం నందు శ్రీ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర జగద్గురువులు 1008 డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వామి సాన్నిధ్య మున నిర్వహించబడుతున్న సామూహిక ఇష్ట లింగార్చన, శివ పంచాక్షరి మహామంత్ర కోటి జప యజ్ఞ ఉత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించిన వీరశైవ సమాజం, చౌకి మఠం అధ్యక్షులు చీల మల్ల న్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడు విశ్వనాథమును కార్యవర్గ సభ్యులను జగద్గురువుల సమక్షంలో అభినం దనలు తెలియజేస్తూ సన్ జ్ఞాపికతో సన్మానించడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమానికి సంబం ధించిన మరొక జ్ఞాపికను జగద్గురు వారు అందజేసి




ఆశీస్సులు అందుకున్నారు. ఆధునిక ప్రపంచంలో సమాజంలోని అందరిలో భక్తిని నింపేందుకు భక్తి మార్గంలో నడిపించేందుకు ఇలా ఒటి ఆధ్యా త్మికమైనటువంటి కార్యక్రమాలు ప్రవచ నాలు ఎంతో అవసరమని అన్మిశెట్టి జయ( పకాష్ అన్నారు. ఈ అద్భుతమైన కార్యక్రమంలో భాగమై విజయవంతం చేసిన గౌరవ సభ్యులందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాజం నాయకులు చంద్రశేఖర్, మహేష్ స్వామి,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం మొదటి అధ్యక్షుడికి ఘన సన్మానం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జూలై 22:

ఉమ్మడి రాష్ట్రంలో శబరిమల అయ్యప్ప స్వామి గుడి ముందు గొల్లపూడి విజయవాడలో రెండవది అమ్రాబాద్ మండలం, అప్పట్లో బ్రహ్మగిరిలో గుడులు నిర్మాణం అయ్యాయి. అచ్చంపేట అయ్యప్ప స్వామి గుడి మొదటి అధ్యక్షుడు, కార్యదర్శిగా సంభు వెంకటరమణ, కంచర్ల రామకృష్ణ ఎన్నికై నిర్మాణం చేపట్టారు. ఈ యొక్క నిర్మాణానికి ప్రధాన నిర్వహకుడు మొత్తం మండే కారు బాలాజీ గురు స్వామి, ఈ ప్రాంతంలోనే సీనియర్ గురుస్వామి అయినటువంటి సంబు వెంకటరమణ గురు స్వామికి కంచర్ల రామకృష్ణ గురుస్వామి, మండికారి బాలాజీ గురు స్వామి, అయ్యప్ప స్వామి దీపికను గౌరవంగా అందజేశారు. ఈ సందర్భంగా సంబు వెంకటరమణ గురుస్వామి మాట్లాడుతూ.... బ్రహ్మగిరి అయ్యప్ప స్వామి గుడికి లక్ష రూపాయలు ఇచ్చినట్లు, అచ్చంపేటలో కోనేరు వద్ద ఉన్న గుడికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చినట్లు అలాగే అచ్చంపేట తూర్పు భాగాన నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి గుడికి లక్ష



రూపాయలు విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. మనము పోయిన తర్వాత మన వెంట వచ్చేది భక్తి మార్గము... అలాగే భక్తిని ప్రోత్సహించిన వారికి మాత్రమే శాశ్వతంగా పేరు ఉంటుందని, అయ్యప్ప స్వాములు అందరూ సహకరించి సర్వాంగ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దాలని వెంకటరమణ కోరారు. శ్రీశైలం దేవస్థానం కి వెళుతున్న కంచర్ల రామకృష్ణ, అలాగే బాలాజీ గురు స్వామి మాకు కలవడం ఆనందదాయకమన్నారు.

# విద్యుత్ షాక్ తో లైన్ మెన్ మృతి

మెదక్ ప్రతినిధి( నేటి ఫోకస్ న్యూస్ ) జూలై 22 :

అల్లాదుర్గం మండలంలో విద్యుత్ షాక్ తో లైన్ మెన్ గణేష్(24) మృతి చెందాడు. అల్లాదుర్గం గ్రామానికి చెందిన గణేష్ రెడ్డిపల్లి, వెంకట్రావు పేటలో లైన్ మెన్ గా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం అల్లాదుర్గం హెల్పర్ రామకృష్ణ తో కలిసి స్థానిక మెట్టుగడ్డ చౌరస్తాలో ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఫీజు వేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. చూసిన గ్రామ ప్రజలు వెంటనే108 అంబులెన్స్ లో ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల కథనం



ప్రకారం.. లైన్ మెన్ ఉద్యోగం వచ్చి ఆరు నెలలు అవుతుంది,కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించుకున్న గణేష్ కళ్ళ ముందు చనిపోవడం మేము జీర్ణించుకో లేకపోతున్నామని, వచ్చే జీతం తోటే కుటుంబ పోషణ కొనసాగేదని అంతలోనే అనంత లోకాలకు వెళ్లిపోయాడని అన్నారు. గణేష్ మృతి చెందడంతో కుటుంబీకులు శోకసంద్రంలో మునిగారు గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నా యి. ఇంకా పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.



# సిర్గాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

సిర్గాపూర్ జులై 22 (ఫోకస్ న్యూస్ పాతినిధి ):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో తహశీల్దార్ ఉమాశంకర్, ఎంపీడీవో మల్సూర్ నాయక్, మండల వ్యవసాయ అధికారి శశాంక్, ఇతర అధికారులు ప్రజావాణి కార్య( కమాన్ని కొనసాగించారు. కొంతమంది రేషన్ కార్డులో పేర్లను తొలగింపు కొరకు దరఖాస్తులు చేసుకున్నారని తహశీల్దార్ ఉమాశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గిర్దావర్ మదన్ మోహన్, రజాక్, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కౌన్సిలర్ బ్రహ్మం చారి జన్మదిన వేడుకలు

**-కేక్ కోసి ఘనంగా మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లా కేంద్రానికి 14వ వార్డు కౌన్సిలర్ బ్రహ్మం చారి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస గౌడ్ నేతృత్వంలో ఆయనకు కేక్ కోసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే మెగా రెడ్డి బ్రహ్మం చారికి ఫోన్ చేసి బర్త్ డే విషెస్ చెప్పారు. కార్యక్రమంలో మధుసూదన్ గౌడ్, శ్రీనివాస యాదవ్, యాపర్ల రాంరెడ్డి, విష్ణు గౌడ్, సుఖేందర్ రెడ్డి, కృపానంద గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఉమేష్, రఘు, భాను తదితరులు పాల్గొన్నారు.

# 3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులు త్వరలో ప్రారంభం

**కార్పొరేటర్ బన్నాల**

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**



చిల్కానగర్ డివిజన్లోని హిందూ స్మశాన వాటిక పనులు టెండర్ ప్రక్రియ ద్వారా దక్కించుకున్న కాంట్రాక్టర్ మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ స్మశాన వాటికను సందర్శించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మరియు జిహెచ్ఎంసి ఈ ఈ నాగేందర్ DE నిఖిల్ రెడ్డి, AE రాజ్ కుమార్, కాంట్రాక్టర్ కి వైకుంఠధామంలో చేయాల్సిన పనుల డిజైన్స్ చూపిస్తూ పనులలో ఎటువంటి జాప్యం జరగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది త్వరలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారిచే శంకుస్థాపన అనంతరం పనులు ప్రారంభిస్తామని తెలిపారు కార్యక్రమంలో ఈ ఈ నాగేందర్, %ణజు% నిఖిల్ రెడ్డి, ఏ ఈ రాజ్ కుమార్, కాంట్రాక్టర్ , టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, నరసింహ, బొల్లం లక్ష్మణ్, శ్యామ్, బాలు పాల్గొన్నారు



# ఎస్సై కిష్టయ్య గౌడ్ ఘనంగా సన్మానం

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై :22**

సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లోని రాయికోడు మండలానికి బదిలీపై వచ్చిన ఎస్సై కిష్టయ్య గౌడ్ పీపాడ్పల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జి. కృష్ణ, ఫర్టిలైజర్ రాజు కలసి ఎస్సైని శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ.. శాంతి భద్రతలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసి విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటా : ఎస్ రాజు





**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జులై 22**

అచ్చంపేట పట్టణంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న గిరిజన బాలుర హాస్టల్ విద్యార్థులకు ఈరోజు అచ్చంపేట పట్టణంలో నీ ఉట్ల కోనేరు ప్రాంతానికి చెందిన ఎస్ రాజు ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల చొప్పున 50 మంది విద్యార్థులకు 100 జతల స్కూల్ యూనిఫామ్స్ డొనేట్ చేయడం జరిగిందని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మంతటి.క్రాంతి కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా . ఎస్ రాజు మాట్లాడుతూ సమాజానికి దూరంగా ఉన్న చెంచు గిరిజన విద్యార్థుల చదువుకు అవసరమైన స్కూల్ యూనిఫర్మ్స్ , స్కూల్ ఫీజులు మరియు హాస్టల్ లో ట్యూషన్ చెప్పడానికి వస్తున్న ఉపాధ్యాయుల జీతభత్యాల కోసం ప్రతి సంవత్సరం ఐదు నుంచి ఆరు లక్షల రూపాయలు ( 5 %శీ% 6 లక్ష రూపాయలు )ఇస్తాను అని ఎస్ రాజు తెలిపారు ,ఈరోజు విద్యార్థుల స్కూల్ ఫీజు కోసం 50 వేల రూపాయలు స్కూల్ యాజమాన్యానికి చెల్లించడం జరిగింది . ఈ చెంచు గిరిజన విద్యార్థుల బాగోగులు చూస్తున్న వనవాసి సేవా ప్రకల్ప , వనవాసి కళ్యాణ పరిషత్ నిర్వాహకులకు ఒక్కొక్కరికి 10 క్వింటాళ్ల సన్న బియ్యం చొప్పున 20 క్వింటాల్ సన్న బియ్యం ఇస్తాను అని ఎస్.రాజు పేర్కొన్నాడు . సమాజంలో అందరిలాగే అడవి బిడ్డలు ఉన్నతంగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాదే రాజు,మిర్యాల సుధాకరయ్య, డాక్టర్ బాల్ నారాయణ, కేతేపల్లి వెంకటేష్,కోట భాస్కర్,సాధిక్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# మహిళను వేధించిన కేసులో సంవత్సర జైలు శిక్ష రెండు వేల జరిమానా

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 22**





తొర్రూర్ మున్సిపాలిటీకి చెందిన ఓ వ్యక్తి లైంగికంగా వేదించిన కేసు పై జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి మట్ట సరిత సోమవారం తీర్పు నిచ్చారు. పూర్తి వివరాల్లోకి వెళ్లగా తొర్రూర్ ఎస్సై కూచిపూడి జగదీష్ కథనం మేరకు 2018 లో తొర్రూర్ కు చెందిన ఒక మహిళను కొండపల్లి వెంకన్న తండ్రి పోషాలు లైంగికంగా వేదిస్తున్నట్లు దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై సి హెచ్ నగేష్ కేసు నమోదు చేసి ఛార్జిషీట్ ఫైల్ చేసి తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్టుకు పంపగా సోమవారం కోర్ట్ లో సాక్ష్యధారాలను సకలములో ప్రవేశ పెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రేవతి దేవి వాదించారు. కేసు పూర్వపారాలను పరిశీలించిన తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అతనికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రెండు వేల రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు నిచ్చారని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

# మొదటి బహుమతి అందజేసిన మెదక్ జిల్లా కలెక్టర్

**మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి (నేటి ఫోకస్ న్యూస్)జూలై 22**





ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. మహాత్మ జ్యోతిబాపూలే హవేలీ ఘనాపూర్ గురుకుల(బాలుర) పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి మణికంఠకు మొదటి బహుమతి నీ మెదక్ జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా బహుమతి నీ అందజేశారు. మొదటి బహుమతిని అందుకోవడంతో మణికంఠ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తోటి విద్యార్థిని విద్యార్థులు,ప్రిన్సిపాల్ సృజన, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.